# మూసీ

# MUSI

◆ Samputi : 27 ◆ Sanchika : 06 ◆ Pages : 64 ◆ Rs. 20
◆ April 2024

UGC CARE List
Approved Journal

- తెలంగాణ నాటక సాహిత్యం - ఒక విహంగ వీక్షణ
- తెలంగాణ సాయుధ పోరాటం - జనగామ పోరాటం
- ప్రాచీన తెలుగు కావ్యాలు - గిరిజనుల సాంస్కృతిక చిత్రణం
- తొలినాళ్ళ తెలుగు సాహిత్యం - స్త్రీ చైతన్యం
- సవర ధ్వనిశాస్త్రం - ఒక పరిశీలన
- మహాభారతం : 'ధర్మ' ప్రశ్నలు - 'భీష్మ' సమాధానాలు-4
- తెలుగులో గజల్ ప్రక్రియ - సామాజిక మాధ్యమాల పాత్ర
- శ్రీవేంకటాధ్వరి 'విశ్వగుణాదర్శ చంపూ'







వ్యవస్థాపకులు
శ్రీ బి.ఎన్.శాస్త్రి

# మూసీ

సాహిత్య సాంస్కృతిక చారిత్రక

చదివి దాచుకోదగిన ఏకైక తెలుగు మాసపత్రిక

సంపుటి : 27 సంచిక : 6
ఏప్రిల్ - 2024
'క్రోధి' చైత్ర మాసం

INTERNATIONAL STANDARD SERIAL NUMBER
ISSN 2457-0796

UGC APPROVED JOURNAL

సంపాదకులు (EDITOR)
సాగి కమలాకర శర్మ
SAGI KAMALAKARA SHARMA

సహ సంపాదకులు (ASSOCIATE EDITOR)
డా. దత్తయ్య అట్టెం
Dr. DATTAIAH ATTEM

Printed and Published by
**B. MANOHARI**

*Type Setting at :*
**Kavyasree Graphics**
Ph: 934 797 1177

Printed at : Sri Sai Process
Ph. 27563075

విడిప్రతి : 20/-
సంవత్సర చందా : 200/-
శాశ్వత సభ్యత్వం : 2500/-
(పది సంవత్సరాలు మాత్రమే)

చెక్కులు, డి.డి.లు 'మూసీ తెలుగు మాసపత్రిక' (MUSI Telugu Monthly Magazine) పేరుపై మాత్రమే పంపాలి.

వివరాలకు : మేనేజర్, మూసీ మాసపత్రిక, 2-2-1109/బికె - ఎల్ఐజి-10, బతుకమ్మకుంట, బాగ్ అంబర్‌పేట, హైదరాబాద్ - 500 013 .. ఫోన్ : 934 797 1177
email : editormusi@gmail.com992

## ఈ సంచికలో ...

### వ్యాసాలు

తెలంగాణ నాటక సాహిత్యం - ఒక విహంగ వీక్షణం ... డా. భీంపల్లి శ్రీకాంత్ 7
తెలంగాణ సాయుధ పోరాటం - జనగామ పోరాటం ... రేశపల్లి భానుచందర్ 13
ప్రాచీన తెలుగు కావ్యాలు - గిరిజనుల సాంస్కృతిక చిత్రణం - డా. నూనావత్ రాంబాబు 19
సామాన్యుని హృదయవేదన - కన్నీటి సీమ ... డా. కలువకుంట ఈశ్వరబాబు 23
తొలినాళ్ళ తెలుగు సాహిత్యం - స్త్రీ చైతన్యం ... డా. ఎన్. రజని 27
సవర ధ్వనిశాస్త్రం - ఒక పరిశీలన ... వేదాంతం మురళీధర్ 33
మహాభారతం:'ధర్మ' ప్రశ్నలు - 'భీష్మ' సమాధానాలు-4 ... డా. అట్టెం దత్తయ్య 41
తెలుగులో గజల్ ప్రక్రియ - సామాజిక మాధ్యమాల పాత్ర .. డా.కెడిడి మృణాళిని 44
శ్రీవేంకటాధ్వరి 'విశ్వగుణాదర్శ చంపూ' - వర్ణనలు ... సాగి తేజశ్రీ 49
సిరిచెల్మ జాతర ... చంద్రకాంత్ మునేశ్వర్ 53

### సమీక్షలు

డా. శ్రీరంగస్వామి 'కావ్యావలోకనం'.... డా. గుమ్మా సాంబశివరావు 56
సామాజిక పరిణామమే జీవనయానం ... యం. సంతు 57
జీవన సత్యాలను ఆవిష్కరించిన పాలకంకుల కల ... స్తంభంకాడి గంగాధర్ 59
స్వీకృతి ... 61

### కవితలు

క్రోధి యుగాది ... కటకం వెంకటరామ శర్మ - 5; తుకారాం అభంగం ... డా. మంత్రి శ్రీనివాస్ - 6; కాలవాహిని ... డా. వొజ్జల శరత్ కుమార్ - 12; ఇది నేటి ప్రపంచం ... ఆర్. నవజీవన్ రెడ్డి-18; కట్టెల మండే ... సాహిత్య మణి - 34; దయజూడు రాముడా! - ఆచార్య మసన చెన్నప్ప - 43; నవ వసంతం ... ధూళిపాళ అరుణ - 62; దైవచింతన నేర్పగ తరలు క్రోధి ... డా. జనమంచి విరలేశ్వర శర్మ -62;

**ఈ పత్రికలోని వ్యాసాలు, కథలు, కవితలు, అభిప్రాయాలు ఆ యా రచయితల సొంతమే కాని పత్రికకు ఆ అభిప్రాయాలతో ఎటువంటి సంబంధం లేదు.**

*Printed, Published and Owned by* : **B. MANOHARI,** 2-2-1109/BK-LIG-10, Bathukamma Kunta, Bagh Amberpet, Hyderabad - 500 013. Telangana.
*Office :* 2-2-1109/BK-LIG 10, Bathukammakunta, Bagh Amberpet, Hyderabad - 13.
*Printed at* Sri Sai Process, 3-4-612/1, Narayanguda, Hyderabad - 500 029. Telangana.
*Editor :* **Dr. Sagi Kamalakara Sharma. RNI No. 37723/80**

# మహాభారతం: 'ధర్మ' ప్రశ్నలు – 'భీష్మ' సమాధానాలు–4

**డా. అట్టెం దత్తయ్య** , సహాయాచార్యులు, ఎస్వీ కళాశాల, ఢిల్లీ విశ్వవిద్యాలయం. ఫోన్ : 9494715445

'ఆశ' ప్రతిమనిషికి జీవగుణంగా వచ్చే లక్షణం. దీని గురించి ఆధ్యాత్మిక వేత్తలు ఒక విధంగా, వ్యక్తిత్వ వికాస ఉపన్యాసకులు మరో విధంగా వివరిస్తారు. **"ఆశ విషముకన్న దహనముకన్న దారుణమైనది"** అని చిలకమర్తి 'కర్పూరమంజరి'లో అంటే, **"జీవితానికీ పునాదే ఆశ. జీవించడం అంటేనే ఆశపడటం"** అని గోపీచంద్ 'ఆశాజ్యోతి'లో అంటాడు. ఇలా రెండు వ్యతిరేక కోణాలలో 'ఆశ'ను వాడుతారు. ఆశకు ఉన్న పరిమాణం చాలా పెద్దది. పేరాశ, దురాశ, అత్యాశ, అడియాశ, నిరాశ వంటి పదాలను చూసినపుడు ఆశను అంచన వేయడం కష్టమని అనిపిస్తుంది. అంతుచిక్కని ఆశను వదిలివేయుమని ఆధ్యాత్మిక గ్రంథాలు చెప్పి అలసిపోయాయి. వశిష్ఠ గీత **"యత్పృధివ్యాం వ్రీహి యవః హిరణ్యం పశవస్త్రియః / ఏకస్యాపి న పర్యాప్తం తస్మాత్తృష్ణాం పరిత్యజేత్"** ప్రపంచంలో ఉండే వడ్లు, యవలు, బంగారం, పశువులు, స్త్రీలు ఇవన్నీ ఒకనికైనను తృప్తి కలిగించజాలవు. కాబట్టి ఆశను వదలవలెను అంటుంది. ఇట్లాంటి మహత్తరమైన ఆశను గురించి ధర్మరాజు భీష్ముడిని ఒక ప్రశ్న అడిగాడు.

**ప్రశ్న: ఆశ వల్లనే ఏ దురాగతానికైనా సిద్ధపడుతున్నారు. ఈ ఆశ ఎలా తొలిగిపోతుందో వివరించండి.** (శాంతి.5.372)

దీనికి సమాధానంగా ఒకప్పుడు జనకుడు – మాండవ్యముని ఇద్దరి మధ్య జరిగిన సంభాషణను భీష్ముడు తెలియజేశాడు. మాండవ్యముని జనకుడి దగ్గరకు వచ్చి ఆశ లేకుండా ఉండడం కోసం శిక్షణ ఇవ్వని అర్థించాడు.

జనకుడు ఆ మునితో 'సంపదలు దుఃఖనిలయాలు. కామసుఖం, దివ్వసుఖం కూడా ఆశలేమివల్ల వచ్చే సుఖానికి సరికావు. ధనం అనాయాసంగా లభించగానే గోవుతోపాటు దానికొమ్ములు పెరిగినట్లే ఆశ కూడా పెరిగుతుంది. ఆశ వల్ల మమకారం పెరుగుతుంది. వారు మా చుట్టాలు, ఆవి మా సంపదలు, అవి మా నెలవులు అనే మమకారం తొలగిపోతే ఆశ నశిస్తుంది. దొరికిన దానిని అనుభవిస్తూ, దొరకనిదానికి చింతపడి దుఃఖించకుండా పరిపూర్ణుడై ఎవరుంటారో వారి మనసులోకి ఆశ ప్రవేశించదు.

దుర్బుద్ధులైనవారు ఆశను విడువలేరు. శరీరం ముసలితనం పొందినా ఆశమాత్రం ముసలితనం పొందదు. అది ప్రాణాలు తీసే రోగం. ఆశను వదిలేసిన వారే అత్యధిక సుఖాన్ని పొందుతారు. సుఖదుఃఖాది ద్వంద్వాలకు వ్యాకులత చెందవద్దు. నిగ్రహంతో మనోబుద్ధ్యాదులతో కూడిన అంతఃకరణసంపదను కాపాడుకోవాలి. ఇట్లా చేసిన వారికి ఆశలేమి వల్ల నిత్యసుఖం కలుగుతుంది' అని బోధించాడు.



పైన జనకుడు తెలిపిన విషయాలలో ఆశ ఎలా పుడుతుంది. ఎలా పెరుగుతుంది. ఎలా వదులుకోవచ్చు. దానివల్ల వచ్చే నష్టాలు, దాన్ని వదులుకుంటే వచ్చె సుఖాలను గురించిన వివరాలున్నాయి. దీనిలో ఆశ పుట్టుక, వికాసం, స్వరూపం, స్వభావం అన్నిటిని తెలుసుకోవచ్చు.

'ఆశ ప్రాణాలు తీసే రోగం' అంటాడు. రోగం ఒకసారి వచ్చింది అంటే అది పెరుగుతూనే ఉంటుంది. దానిని పసిగట్టి తగినమందులు వాడకపోతే కృశింపచేసి చివరకు ప్రాణాలను తీస్తుంది. పరుగెత్తినంత దూరం భూమిని నీకే పట్టాచేసి ఇస్తాను అంటే ప్రాణం పోయేంత వరకు పరుగెత్తిన కథ చిన్నపుడు చదువుకున్నాం. అంటే ఆశ ప్రాణం తీస్తుంది.

'అనాయాసంగా ధనం వస్తే ఆశ పెరుగుతుంది' అనేది ధనంమీద ఆశ పెరగడానికి కారణాన్ని తెలియజేస్తుంది. చాలా కష్టపడితే వచ్చిన ధనాన్ని చూసి మరింత ధనం కావాలి అనుకోరు. అది కావాలంటే ఎంత కష్టపడాలో తెలిసింది కాబట్టి. కష్టపడకుండా ధనం పొందిన వారికి ఆ ధనం మీద ఆశ మరింతగా పెరుగుతుంది. కష్టం కలుగలేదు కాబట్టి. ఆవు పుట్టినపుడు కొమ్ములు పుట్టవు. పుట్టినవంటే ఆగకుండా పెరుగుతూనే ఉంటాయి. కొన్ని ఆవులకు ఆ కొమ్ములు తలకుమించిన భారమౌతాయి కూడా.

'మమకారం తొలగిపోతె ఆశ నశిస్తుంది.' అని ఆశకు విరుగుడు చెప్పాడు. మా అనేది ఏది లేదు అనుకున్నపుడు ఆశే లేదు. ఉన్నప్పటికి వాటిని అంటుకోకుండా ఉన్నపుడు ఆశ తొలిగిపోతుంది. చుట్టాలు, సంపదలు, నెలవులు ఏవి ఎవరివెంట వచ్చేవి కావు. కాని అందరు వాటిని సుఖపెట్టడం కోసం, పెంచడం కోసం, కాపాడుకోవడం కోసం నిరంతరం ఆలోచిస్తారు. ఆశలో పడుతారు. ఈ మూడింటిమీద మమకారం వదులుకోవడమే ఆశను తొలగించుకోవడం. ఆశను వదులుకున్న వారు అనంత సుఖాన్ని పొందుతారు.

'కామం వల్ల కలిగే సుఖం, దేవలోకం వల్ల కలిగే సుఖం కంటే ఆశవదులుకోవడం వల్ల కలిగే సుఖం గొప్పది' అని జనకుడంటాడు. ఎంతటి సుఖాన్ని పొందుతాడో తెలుసుకోవడానికి రెండు ఉపమానాలను ఇచ్చాడు. బ్రతికున్నంత కాలం కామసుఖాన్ని మించిన సుఖం లేదనుకుంటారు. మరణించాక మాత్రం స్వర్గ సుఖం కావాలనుకుంటారు. కాని ఇక్కడ ఆశను వదులుకుంటే ఇహ, పరలోక సుఖాలను మించిన సుఖం పొందవచ్చు అంటాడు. అది అనుభవైక్యవేద్యం.

**"దొరకొన్న ననుభవించుచు**
**దొరకొనమికిఁ జింతనొంది దురపిల్లక ని**
**ర్భరుఁడై యున్నన్నుఁదృష్ణకుఁ**
**జొరవచ్చునె యతని మనసు సువ్రతశీలా!"** (శాంతి.5.376)

అనే పద్యభావం ప్రకారం 'దొరికినదానిని అనుభవిస్తూ, దొరకనిదానికి చింతపడి దుఃఖించకుండా పరిపూర్ణుడై ఉన్నవారి మనస్సులోకి ఆశ ప్రవేశించదు' అని తెలుస్తుంది. ఆశను మనసులోకి రాకుండా చేసుకున్నవారు పూజ్యనీయులు. ఆశను ఎవరు వదులుకోరో కూడా ఈ భీష్మ సమాధానం తెలియ జేసింది. వదులుకొని వారు దుర్బుద్ధులు అంటారు. మనుషులు ముసలి వారైనా ఆశ మాత్రం వయసులోనే ఉంటుంది అంటారు. ఇందులో తేల్చిన అంశం ఏమిటంటే వ్యామోహ రహితులు, సుఖదుఃఖాది ద్వంద్వాతీతులు మాత్రమే ఆశను వదులుకోగలరు. ఆశను వదులుకున్న వారే నిత్యం ఇహపరలోక సుఖాలను మించిన సుఖాన్ని పొందుతారు అని.

❖ ❖ ❖ ❖ ❖

ధర్మరాజు అడిగిన ప్రశ్నలలో ఆశకు సంబంధించినది మరొకటి కనిపిస్తుంది.(శాంతి.3.150) దానికి సమాధానంగా భీష్ముడు ఒక కథ చెప్పాడు.

సుమిత్రుడు అనేరాజు ఒకనాడు వేటకు పోయాడు. ఒక జంతువును కొట్టాడు. అది బాణంతోపాటు పారిపోతుంది. రాజు దాని వెంటపడ్డాడు. అది దొరికినట్లే అనిపిస్తూ చాలా దూరం పోయింది. దానితోపాటు కారడవిలో కలిసిపోయాడు. ఆలసిపోయాడు. దగ్గరలో ఉన్న ఒక ముని పల్లెకు చేరుకున్నాడు.

అక్కడ ఋషభుడనే ముని ఆ రాజుతో 'నీవు ఒంటరిగా అరణ్యంలోకి ఎందుకు వచ్చావు? బాగా దిగులుగా కినిపిస్తున్నావు ఏమిటి?' అని అన్నాడు. అప్పుడు రాజు 'ఒక జంతువు నేను కొట్టిన బాణంతోపాటు పారిపోగా దానివెంట ఎంతో ఆశగా వచ్చాను. అది నన్ను చాలా తిప్పలు పెట్టింది. ఆశ ఇంత తప్పించుకోలేనిదా?' అని అడిగాడు. అపుడు ఋషి 'నేను పూర్వ ఒకపుడు తీర్థయాత్రలు చేస్తూ బదరికాశ్రమంలో తనుడనే పేరుగల ఒక తాపసిని కలిసాను. అతని బోధలు వింటూ అక్కడే ఉన్నాను. అంతలో వారి దగ్గరికి ఒక రాజు వచ్చాడు. ఆ రాజుకున్న ఒక్క కొడుకు సరదాకు అడవిలోకి వెళ్ళి తిరిగిరాలేదు. ఎంత వెదికిన దొరకడం లేదని ఆ మునిని అడిగాడు. ముని మౌనంగానే ఉన్నాడు. 'బాగా ఆశపడ్డప్పుడు ఆ ఆశ అడియాస అయితే మనసు ఇంత తట్టుకోలేనిదవుతుందా!' అని ఆ మునిని మళ్ళీ ప్రశ్నించాడు.

అప్పుడు ముని 'ఎవరైనా, ఎక్కడ్కైనా, ఏ విషయంగానైనా మనసును దిటవు పరచుకొని తగిన రీతిలో నడుచుకొంటే అతడికి లభ్యం కానిది ఉండదు' అంటాడు. అట్లాగే 'ఇస్తానని ఇవ్వనివారిమీద, కృతఘ్నులైన దుష్టులమీద, మనసు పడ్డ స్త్రీలపట్ల ఆశ నిరంతరం కొనసాగుతూనే ఉంటుంది. ఇంకా ఇట్లాంటి ఎన్నో విషయాల కోసం పరుగులుపెట్టె ఆశను వదలుకొమ్ము. అప్పుడు సుఖపడుతావు' అని బోధించాడు.

ఇందులో ఆశ ఎంతగా పరిగెత్తిస్తుందో తెలుసుకోవచ్చు. అందినట్టే అనిపిస్తూ అందకుండా పోయే దానికోసమే వేటగాడిలా అడవుల వెంట పరుగులు పెడతారు. ఈ కథలో వేటగాడు అంటే అజ్ఞానం. ముని అంటే విజ్ఞానం. అడవులు అంటే కష్టాలు. విజ్ఞానం అందేవరకు అజ్ఞానులు ఆశాలోలురై పరుగులు పెడుతూ కష్టాల పాలవుతారు. అట్లాగే ఎవరి విషయంలో బాధకు గురిచేసే ఆశతో ఉంటారు అనే విషయాన్ని కూడా ఈ కథ తేల్చిచెప్పింది. మనది కాకుండా పోయినా దానిపై ఆశతో వెదికినపుడు అది దొరకకుంటే కూడా తట్టుకోలేని బాధకలుగుతుంది. ఇస్తానని ఇవ్వని వారి పట్ల ఎందుకు ఆశతో ఉండాల్సి వస్తుంది అంటే వారు ఇస్తాను అనడంతో దానికి తగిన ఆలోచనను పెంచుకుని ఉంటాడు. ఒకరికి మేలు చేసేటప్పుడు కూడా చాలా మందికి మనకు వారు ఎక్కడో ఉపయోగ పడుతారు అనే చిన్న ఆశాభావం ఉంటుంది. స్త్రీ పురుషుల విషయంలో కూడా.

❖ ❖ ❖ ❖ ❖

ధర్మరాజు అడుగుతున్న ప్రశ్నల పరంపరలోనే ఒకసారి 'ఏది సర్వోత్తమమైన ధర్మం' (శాంతి.4.3) తెలుసుకోవాలని ఉంది అన్నాడు. దానికి భీష్ముడు చక్కని సమాధానం చెప్పాడు. అందులో ప్రధాన భాగంగా ఆశను గురించి వివరించాడు. దీనిని పింగళ అనే ఒక వేశ్య కథ ఆధారంగా చెప్పాడు. పింగళ అనే వశ్య తన ప్రియుడి కొరకు ఎదురుచూస్తూ ఉంటుంది. అయినా అతడు రాలేదు. అప్పుడు ఆ వేశ్య ఇలా అనుకుంది. "నేను నా ప్రియుడి కోసం పిచ్చిదాన్ని అయ్యాను. అయితే నాకు పట్టిన ఈ పిచ్చి నా ప్రియుడికి కూడా పట్టే వీలుందా! లేదు. కాబట్టి ఈ భ్రమను వదులుకొని, శీరీరానికి ఉన్న అన్ని మార్గాలను బంధించుకుని నిద్రపోతాను. నా దగ్గరకు వచ్చినవాడే నా ప్రియుడు అనికొనింది. ఇతరులపై కోరికమాని, తృప్తితో మనస్సును ఏ దిగులూ లేకుండా ఉంటే సుఖాలు నన్ను చేరుకొంటాయి. ఆలోచించి చూస్తే ఆశే ఇంద్రియలోలుని చేసి మనిషిని క్రుంగదీస్తుంది. మనిషి ఓటమి పాలు కావడానికి, వినాశనానికి ఆశ ఒకటే కారణం. కాబట్టి నేను ఆశను వదులుకొని

ఇంద్రియాలను జయించి, వినాశానికి దూరంగా సుఖంగా జీవిస్తాను. నిరాశయే సుఖప్రదమైనది అని పలికి మనః ప్రవృత్తితో పింగళ శాంతంగా నిద్రించింది.

ఇక్కడ పింగళ వృత్తి రీత్యా వేశ్య. అయినప్పటికీ ఒకడి మీద మనసుపడి వాడి కోసం ఎదురు చూస్తుంది. ఆమెకు ఉన్న ప్రేమ ఎదుటి వాడికి లేదని గమనించింది. ఇది ప్రకృతి జన్యమయితే ఇరువైపుల ఉండాలి. అట్లా లేదు కదా అయితే ఆశపడ్డవారే భ్రమలో ఉన్నట్లు తెలుసుకుంది. తెలియజేసింది. ఆ భ్రమకు కూడా కారణం ఇంద్రియాలే అని తెలియపరుస్తుంది. ఇంద్రియ నిగ్రహం ఉన్నవారు ఎటువంటి ఆశ వలలో చిక్కుకోకుండా ఉంటారనే విషయాన్ని కూడా ఈ కథ ద్వారా తెలుసుకోవచ్చు. అంతే కాకుండా అన్ని విషయాలలో ఆశ పరులౌతారు. అన్ని రకాల వారు కూడా ఆశాపరులుగా ఉంటారు అనే విషయాన్ని తెలియజేస్తూ, ఆశను అధిగమించాలి అంటే ఇంద్రియ నిగ్రహం అనేది కూడా చాలా అవసరం అని పై విషయాలు తెలియజేస్తున్నాయి.

**ఆధార గ్రంథాలు**

1. సుబ్రహ్మణ్యం, జి.వి. సంపా. 'కవిత్రయ విరచిత శ్రీమదాంధ్ర మహాభారతము' (అన్ని పర్వాలు, 15 సంపుటాలు). 2014. తిరుపతి: తి.తి.దే.
2. రామకృష్ణమూర్తి, తిప్పాభట్ల. శ్రీనివాసులు, సూరం. సంపా. 'శ్రీమహాభారతము' (అన్ని పర్వాలు, 7 సంపుటాలు). 2018. గోరఖ్‌పూర్: గీతాప్రెస్.
3. హనుమంతరాయ శర్మ, బలభద్రపాత్రుని. 'మహాభారత విమర్శనము' (రెండు సంపుటాలు). 1996. గుంటూరు: భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్.
4. అప్పలస్వామి, పురిపండా. 'వ్యావహారికాంధ్ర మహాభారతం' (శాంతి పర్వము). 1976. రాజమండ్రి: ప్రాచీన గ్రంథావళి.
5. లక్ష్మీనారాయణ, గంగిశెట్టి. 'భీష్ముడు చెప్పిన రాజనీతి కథలు' 1986. హైదరాబాద్: తెలుగు విశ్వవిద్యాలయం.
6. వెంకటరత్నం, గుంజి. 'మహాభారత విజ్ఞాన సర్వస్వం' 2021. హైదరాబాద్: ఎమెస్కో.

## దయజూడు రాముడా!!

**ఆచార్య మసన చెన్నప్ప, ఫోన్ : 988 565 4381**



కీర్తికెక్కిన ఓ రామ! కేలుమోడ్తు
రమ్యముగ మము బ్రోవంగ రాగదయ్య!

పూర్వ జన్మమునందు పుణ్యంబు జేసిన
దానికి సుఖమంచు దలచినావు
పాపంబు జేయ తత్ఫలితంబు జేకూరు
నంచు జనులకు బోధించినావు
ఇంద్రియ నిగ్రహమెవ్వరికైనను
క్షేమంకరమని వచించినావు
ధర్మమ్ము దప్పిన దానవేంద్రుని ద్రుంచి
నేలపై ధర్మమ్ము నిలిపినావు
గురువులకు సంతసమ్మును గూర్చినావు
దివ్యసుఖములు ప్రజల కందించినావు
న్యాయమార్గము తప్పక నడచినావు
ఎంత ఘనుడవు! పొగడ నేనెంతవాడ?

కల్మషమ్ములు లేని కార్యమ్ములను జేసి
యెంతయు నుపదేశమిచ్చినావు
శరణని వచ్చిన అరి వతంసులనైన
ప్రేమ మీరగ ఆదరించినావు
తండ్రి యాజ్ఞను లెస్స తలదాల్చి యడవుల
కేగుటకై నిశ్చయించినావు
పత్ని సీతమ్మను బాధించకెప్పుడు
అనురాగమూర్తివై అలరినావు
సాధుజనుల బ్రోవంగ సాగినావు
వేదజనుల సాకంగ వెడలినావు
భద్రగిరి నివాసమ్ముగా బరగినావు
రామ! నీ భక్తులను జూడ రాగదయ్య!

లంకేశునోడించి, లంకను ప్రేమతో
అతని తమ్మునికిచ్చి అలరినావు
కైకమ్మ వచనమ్ము కాదనజాలక
కొడుకు రాజ్యంబేల గోరినావు
గుహుడు పిలిచినంత కోరికతో వెళ్లి
అతనింట ఆతిథ్యమందినావు
హనుమనిం జేరంగ ఆప్తుని కైవడి
భావించి ప్రభువులై బరగినావు
రాజువై నీవు, అందరి రాజువగుచు
ధర్మపాలనమందు నాదర్శమగుచు
ధర్మమె మూర్తిగా గలిగి తద్దయు వేడుక గూర్చినావు స
ద్ధర్మమె జాతి జీవన విధనమటంచును దెల్పినావు సత్
కర్మలటన్న నెట్టివొ జగంబునకెంతయు జూపినావు ఓ
ధర్మ పరాయణా! నను ప్రధానముగ దయజూడు రాముడా!